వచ్చేనెల 9న లాభాల బోనస్ చెల్లింపు

వీడియో కాన్ఫరెన్స్‌లో సూచనలు చేస్తున్న సీఎండీ బలరాం

కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 24: సింగరేణి కార్మికులకు ప్రకటించిన 33శాతం లాభాల వాటా బోనస్‌ను వచ్చేనెల 9వ తేదీన చెల్లించనున్నట్లు సంస్థ సీఎండీ బలరాం తెలిపారు. మంగళవారం అమెరికా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలు, కార్పొరేట్ జీఎంలతో మాట్లాడారు. సంస్థలో పనిచేస్తున్న సుమారు 42 వేల మంది అధికారులు, కార్మికులకు ఈ లాభాల వాటాను పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక్కొక్కరికి రూ.25 వేల పండుగ అడ్వాన్స్‌ను చెల్లించనున్నట్లు తెలిపారు.

బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలి : ఎస్పీ

మాట్లాడుతున్న ఎస్పీ రోహిత్‌రాజు

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 24: వివిధ సమస్యలతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. లక్ష్మీదేవిపల్లి పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాలు జరగకుండా నిత్యం పెట్రోలింగ్ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రమైన నీటితో రోగాలు మాయం

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 24: పరిశుభ్రమైన నీటిని తాగడం వల్ల చాలావరకు రోగాలు దరిచేరవని, ప్రజలకు శుద్ధమైన మంచినీటిని అందించాలని జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి అన్నారు. మండలంలోని తోగ్గూడెం వాటర్ గ్రిడ్‌లో నీటి సరఫరా సహాయకుల శిక్షణ శిబిరంలో రెండోరోజు మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు. శుద్ధిచేసిన నీటినే తాగాలని ప్రజలకు తెలపాలని, ప్రతి నెలలో మూడుసార్లు క్లోరినేషన్, మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. సాయి, నారాయణ పాల్గొన్నారు.

లాభాలను పక్కదారి పట్టిస్తున్న సింగరేణి

టేకులపల్లి, సెప్టెంబర్ 24: సింగరేణిలో 2023-24 సంవత్సరానికి వచ్చిన నికర లాభాలను యజమాన్యం పక్కదారి పట్టిస్తుందని సీఐటీయూ నాయకుడు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు ఆరోపించారు. మంగళవారం కోయగూడెం ఉపరితల గనిలో పిట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. అబ్దుల్ నబి, అబ్బాస్, జె.చందర్, కడుదుల వీరన్న పాల్గొన్నారు.

వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

టేకులపల్లి, సెప్టెంబర్ 24: ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై పి.సురేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై హెల్మెట్ లేని ద్విచక్రవాహన దారులకు జరిమాన విధించారు. అనంతరం వాహనదారులకు నిబంధనలపై అవగాహన కల్పించారు.

మూకమామిడి ఆయకట్టుకు నీరివ్వాలి

ములకలపల్లి, సెప్టెంబర్ 24: మండలంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టు అయిన మూకమామిడి ప్రాజెక్టు చివరి ఆయకట్టు భూములకు సాగునీరు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కంపగూడెం, రంగాపురం శాఖ మహాసభల్లో ఆయన మాట్లాడారు.

ఎంపవర్ సెంటర్‌లో బోర్ ఏర్పాటు

కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 24 : మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు ఎంపవర్‌మెంట్ సెంటర్‌లో మంగళవారం బోర్ వేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సాహెరా బేగం, మాజీ కౌన్సిలర్ యూసుఫ్, బస్తీ పెద్దలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు బాలికల ఎంపిక

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 24: జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు నవభారత్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారు. ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు నల్గొండ జిల్లాలోని జరిగిన సీబీఎస్ ఈ క్లస్టర్-7 అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-14 విభాగంలో బి.దియా సిల్వర్ మెడల్ సాధించగా, అండర్-19 విభాగంలో 800 మీటర్ల పరుగుపందెం, స్కేటింగ్‌లో టి.జ్ఞానవి గోల్డ్‌మెడల్స్ సాధించింది. వీరు అక్టోబర్ 6 నుంచి వారణాసిలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి అభినందించారు.

లైంగికదాడి కేసు నమోదు

పినపాక(కరకగూడెం), సెప్టెంబర్ 24 : కరకగూడెం మండల పరిధిలోని వీరాపురం గ్రామానికి చెందిన ఓ బాలికపై అదే గ్రామానికి చెందిన బిజ్జా సాంబయ్య లైంగికదాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు కరకగూడెం ఇన్‌చార్జి ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు.

సింగరేణిలో రాజకీయ జోక్యం వద్దు..

నికర లాభాల్లో 33 శాతం వాటా ఇవ్వాలి : టీబీజీకేఎస్ నేతలు

ఇల్లెందు రూరల్ : ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

మణుగూరు టౌన్ : ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

సింగరేణి కొత్తగూడెం : నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న కార్మికులు

కొత్తగూడెం సింగరేణి/ఇల్లెందు రూరల్/మణుగూరు టౌన్/రామవరం, సెప్టెంబర్ 24: సింగరేణి సంస్థలో కాంగ్రెస్ ప్రభుత్వం తన జోక్యాన్ని తగ్గించుకోవాలని, సంస్థ సాధించిన నికర లాభాల్లో 33 శాతం వాటా కార్మికులకు కచ్చితంగా ఇవ్వాలని టీబీజీకేఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు, మణుగూరు పట్టణంలో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కొత్తగూడెంలోని సెంట్రల్ వర్క్ షాపులో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు నాగెల్లి వెంకట్, టీబీజీకేఎస్ నాయకుడు రంగనాథ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దిండిగాల రాజేందర్ మాట్లాడారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 2022-23లో రూ.2,222 కోట్లు లాభాలు రాగా.. అందులో ఎలాంటి మినహాయింపులు లేకుండా 32 శాతం లాభాల వాటాను వర్తింపజేశారని గుర్తు చేశారు. ఈ ఏడాది సింగరేణి సంస్థకు రూ.4,701 కోట్ల లాభాలు రాగా.. రాష్ట్రాభివృద్ధి కోసం రూ.2,289 పక్కన పెట్టుకుందని ఆరోపించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు సిలివేరు సత్యనారాయణ, కౌన్సిలర్ జేకే శ్రీను, మండల అధ్యక్షుడు శీలం రమేశ్, పరుచూరి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రేణుక, దాస్యం ప్రమోద్‌కుమార్, భావ్‌సింగ్, లాల్‌సింగ్, అబ్దుల్ నబి, జబ్బార్, ఇజ్రాయిల్, బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, ముఖేశ్, ఇమ్రాన్, సందీప్, మురళీకృష్ణ, రాజేశ్, భరత్, సురేశ్ నాయుడు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి

స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న జడ్జీలు, న్యాయవాదులు

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 24 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలోని చెత్తను తొలగించారు. లక్కినేని సత్యనారాయణ, బత్తుల రామారావు, పీవీడీ లక్ష్మి, లావణ్య, విశ్వశాంతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

జిల్లా కోర్టులో ఈ నెల 28వ తేదీ శనివారం జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోర్టు చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దనే ఉద్దేశంతో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

చంద్రుగొండలో మహిళా శక్తి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

చంద్రుగొండ, సెప్టెంబర్ 24: మహిళలు ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ముందుకెళ్లాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కోరారు. మంగళవారం కస్తూర్బా గాంధీ బాలికల వసతిగృహంలో విద్యార్థులకు తన సొంత ఖర్చులు రూ.10వేలతో క్రీడా సామగ్రిని అందజేశారు. కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో రూ.47.50 లక్షలతో మౌలిక వసతుల కోసం పనులకు భూమిపూజ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా రూ.9 లక్షల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అశోక్, సత్యనారాయణ, సంధ్యరాణి, సంతోష్, కవిత, అంకిరెడ్డి క్రిష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, నల్లమోతు రమణ, బడుగు శంకర్, సంకా శంకర్, రామారావు, అప్పారావు, భద్రయ్య పాల్గొన్నారు.

దమ్మపేట, సెప్టెంబర్ 24: మండల కేంద్రమైన దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో ఇటీవల నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అభినందించారు. మంగళవారం సాయంత్రం క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. ఎంఈవో కీసరి లక్ష్మి, ఉపాధ్యాయులు, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 2.0

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 24 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 2.0 కార్యక్రమాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ మంగళవారం ప్రారంభించారు. 60రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ వైద్యాధికారులు పొగాకు వినియోగం వల్ల కలిగే నష్టాలపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బాలాజీ, డాక్టర్ మధు వరుణ్, డాక్టర్ స్వప్న, డాక్టర్ కల్యాణ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సుకృత పాల్గొన్నారు.

కళాశాలల్లో ఎన్ఎస్ఎస్ దినోత్సవం

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శంకర్

లక్ష్మీదేవిపల్లి/ పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 24: స్థానిక రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వనజ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పద్మ, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఎకనామిక్స్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ డే ప్రాముఖ్యతను వివరించారు. ప్రోగ్రాం ఆఫీసర్ సునీత, డాక్టర్ అనురాధ, పూర్ణచందర్‌రావు, విద్యాప్రవీణ్, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు. వివేకవర్ధని డిగ్రీ, పీజీ కాలేజీలో ఉచిత కంటి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కాలేజీ సీఈవో చైతన్య కృష్ణ, డైరెక్టర్ రాంబాబు, ప్రిన్సిపాల్ సతీష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లేష్, సాయికృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు. పాల్వంచ మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.శంకర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K.
9160900024 / 9640400073.
NT-331774-All

BUSINESS OFFER

★ మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సంక్షిప్తం

సామగ్రి అందజేత

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 24: పాఠశాలలకు చేనేత ఫౌండేషన్ సభ్యులు టీఎల్ఎం సామగ్రి అందజేశారు. మంగళవారం మండల పరిధిలోని కొమరారం, పోలారం పంచాయతీల్లోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు టీఎల్ఎం సామగ్రిని అందజేశారు.

కారుణ్య నియామకాల ఉత్తర్వుల అందజేత

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 24: మెడికల్ అన్‌ఫిట్ అయిన ఉద్యోగుల వారసులకు మంగళవారం ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ కారుణ్య నియామకాల ఉత్తర్వులను అందజేశారు. బొల్లం వెంకటేశ్వర్లు, జీవీ మోహన్‌రావు, రామస్వామి, సారయ్య పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దులు మృతి

చర్ల, సెప్టెంబరు 24: మండలంలోని పూసుగుప్ప గ్రామంలో విద్యుదాఘాతంతో దుక్కిటెద్దులు మృతిచెందాయి. పూసుగుప్ప పాతగుంపు గ్రామానికి చెందిన గుండి పాపారావు మంగళవారం ఉదయం రెండు దుక్కిటేద్దులు పొలం దున్నేందుకు తీసుకెళ్లాడు. చర్ల నుంచి పూసుగుప్ప వెళ్ళే దారిలో రోడ్డుప్రక్కన పడివున్న విద్యుత్ తీగలు తగిలి దుక్కిటెద్దులు అక్కడికక్కడే మృతిచెందాయి.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

టేకులపల్లి, సెప్టెంబర్ 24: ఇల్లెందు కోర్టులో ఈ నెల 28వరకు జరిగే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రాజీ మార్గమే రాజమార్గమని, టేకులపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉన్న కక్షిదారులు రాజీకి అవకాశం ఉన్న కేసులను లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకోవాలని సూచించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పినపాక తహసీల్దార్ సస్పెన్షన్

పినపాక (కరకగూడెం), సెప్టెంబర్ 24: పినపాక తహసీల్దార్ తోట సూర్యనారాయణను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. తహసీల్దార్ ఏజెన్సీ నిబంధనలను అతిక్రమించి భూ పట్టాలు చేసినట్లు ఆరోపణలతో పాటూ గిరిజనేతరులు కొనుగోలు చేసిన భూములకు పట్టాలు చేశారన్న ఆరోపణల నేపథ్యంలో కలెక్టర్ విచారణ చేపట్టారు. ఈ విచారణలో తహసీల్దార్ అవినీతికి పాల్పడ్డట్టు రుజువు కావడంతో తహసీల్దార్‌ను 6 నెలలు సస్పెండ్ చేశారు.

అక్రమాలపై విచారణ జరిపించాలి

ఏజెన్సీ నిబంధనలను అతిక్రమించి ఇష్టారీతిన డబ్బులు దండుకున్న తహసీల్దార్ సూర్యనారాయణ అక్రమాలపై విచారణ జరిపించాలని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవానిశంకర్ కలెక్టర్‌ను కోరారు.

మద్యపాన నిషేధంపై తీర్మానం

పినపాక (కరకగూడెం), సెప్టెంబర్ 24: కరకగూడెం మండలంలోని చిరుమళ్ల, వట్టంవారిగుంపు పంచాయతీల్లో మద్యపానాన్ని నిషేధిస్తూ ఆయా గ్రామాల మహిళలు మంగళవారం ఏకగ్రీవంగా తీర్మానించి సంబంధిత పత్రాలను తహసీల్దార్ నాగప్రసాద్‌కు అందజేశారు. ఈ పంచాయతీల్లో మద్యం అమ్మకాలు జరుగకుండా అధికారులు చొరవ తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

తపాలా సేవలపై ప్రచారం నిర్వహించాలి

పినపాక, సెప్టెంబర్ 24: తపాలాశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని తపాలాశాఖ ఖమ్మం జిల్లా సూపరింటెండెంట్ వీరభద్రస్వామి అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని ఉప్పాక వంతెన వద్ద ఓ ప్రైవేట్ వేదికలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ల సమావేశంలో మాట్లాడారు.

సీవో నాజర్‌పై విచారణ చేపట్టాలి

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 24: మున్సిపాలిటీలోని మెప్మా సీఓ నాజర్‌పై విచారణ చేపట్టి సరెండర్ చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట బాధితులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. సీఓ నాజర్ బ్యాంకు, మున్సిపాలిటీలోని అధికారులతో కొందరితో కుమ్మక్కై ద్వాక్రా సంఘాల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమాలకు తెరలేపాడన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నాజర్ అక్రమాలపై విచారణ చేయాలని విన్నవించారు. అప్పటివరకు రిలే నిరాహార దీక్షలు విరమించేది లేదన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ

టేకులపల్లి, సెప్టెంబర్ 24: బోడు పరిసర ప్రాంతాల ప్రజల కోరిక మేరకు కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం బోడులో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తానని, వారు సూచన మేరకు బస్సు సర్వీస్ ప్రారంభిస్తామని తెలిపారు.

టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్

టేకులపల్లి, సెప్టెంబర్ 24: సులానగర్ పీహెచ్‌సీ పరిధిలో టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్‌ను స్థానిక డాక్టర్ దినేష్ మంగళవారం నిర్వహించారు. ప్రజలకు, వైద్య సిబ్బందికి టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 2.0 కార్యక్రమం నిర్వహించారు. పొగాకు ఉత్పత్తుల వాడకంపై కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.

అప్రెంటీస్ గడువు పొడిగింపు

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 24: సింగరేణి యాజమాన్యం 2024-25 సంవత్సరంలో వివిధ ట్రేడ్‌లు ఐటీఐ(ఎన్‌సీవీటీ) అభ్యర్థులకు సంవత్సర కాలం వ్యవధితో కూడిన అప్రెంటీస్‌షిప్ కొరకు మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్(ఎంఎస్‌డీఈ) జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం 23వ తేదీని అభ్యర్థుల సౌకర్యార్థం ఈ నెల 30 వరకు పొడిగించినట్లు డీజీఎం(పర్సనల్) సలగల రమేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

అశ్వారావుపేట, సెప్టెంబర్ 24: భూ వ్యవహారంలో కలుగజేసుకుంటున్నాడని ఒక కాంగ్రెస్‌పై దాడి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జేష్ట్య సత్యనారాయణ చౌదరి మంగళవారం ఖమ్మం రోడ్డు నుంచి రింగ్ రోడ్ సెంటర్‌కు చేరుకోగానే గుర్రాల సాయి కారును అడ్డగించి మా భూమిలో ఎందుకు కలుగజేసుకుంటున్నావని దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

భద్రాచలం, సెప్టెంబరు 24: భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామివారికి పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నవసమాజ నిర్మాతలు

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 24: ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నమసమాజ నిర్మాతలని ఇల్లెందు ఫైర్ స్టేషన్ ఎస్సై నవీన్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం దినోత్సవంలో ఆయన మాట్లాడారు. రామలింగేశ్వర్‌రావు, తోర్తి జాన్, విలియం ప్రసాద్, కలం ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణపై అవగాహన

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 24: సింగరేణి లాభాల్లో జేకే ఓసీ కీలకపాత్ర పోషించిందని ఇల్లెందు ఏరియా జేకే ఓసీ పీవో కృష్ణమోహన్ అన్నారు. మంగళవారం జేకే ఓసీ గని వద్ద ప్రమాదాల నివారణపై ప్రత్యేక భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రమాదాలు నివారించడంపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. పూర్ణచందర్, శివప్రసాద్, సుధాకర్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పవర్‌బాయ్స్ గణపతి లడ్డూ ధర 1.46లక్షలు

భద్రాచలం, సెప్టెంబరు 24: పట్టణంలోని పవర్‌బాయ్స్ గణపతి లడ్డూ వేలంలో ఓ భక్తుడు రూ.1.46లక్షలకు దక్కించుకున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి గణపతి లడ్డూకు నిర్వాహకులు వేలం వేయడంతో అశోక్‌నగర్ కాలనీకి చెందిన భక్తుడు నాగరాజు రూ.1,46,500లకు లడ్డూ దక్కించుకున్నారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరై పూజలు చేశారు.

హుండీ ఆదాయం రూ.78,958

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 24: మండలంలోని వినాయకపురం గ్రామ సమీపంలోని చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. కొత్తగూడెం డివిజన్ అధికారి బైయిల్‌సింగ్ పర్యవేక్షణలో జూన్ 6నుంచి సెప్టెంబర్ 23 వరకు రూ.78,958 వచ్చినట్లు ఆలయ ఈవో సూర్యప్రకాశ రావు తెలిపారు. నల్లపు నర్సింహారావు, నరాల శ్రీను, జక్కుల జగదీష్, నారం జగదీష్ పాల్గొన్నారు.

మండలంలో ముమ్మర తనిఖీలు

ఆళ్ళపల్లి, సెప్టెంబర్ 24: మండల పరిధిలోని మర్కోడు పంచాయితీ బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం ఎస్సై రతీష్ ముమ్మర తనిఖీలు చేపట్టారు. కార్యక్రమంలో పోలీస్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రైతునేస్తం కార్యక్రమానికి ఆదరణ కరువు

చంద్రుగొండ రైతువేదికలో రైతులు లేక వెలవెలబోతున్న కుర్చీలు

చంద్రుగొండ, సెప్టెంబర్ 24: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతునేస్తం కార్యక్రమానికి ఆదరణ లేక ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయరంగంలో వస్తున్న మార్పులు, సాగులో మెలకువలు, నూతన పద్ధతులపై మంగళవారం చంద్రుగొండ రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతులు కనీసం పదిమంది కూడా రాలేదు. ఏడీఏ రవికుమార్, ఏవో అధికారి వినయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులకు సమాచారం